

పీడీఎస్‌యూ జిల్లా అడ్‌హక్ కమిటీ ఎన్నిక


మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పీడీఎస్‌యూ (విజృంభణ) జిల్లా అడహక్ కమిటీని గురువారం మంచిర్యాలలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా కంబాల మహేష్, కో కన్వీనర్‌లుగా కార్తీక్, జ్ఞానేశ్వర్, కమిటీ సభ్యులుగా సాయి చందర్, రజనీకాంత్, విగ్నేష్, ఆదిత్యలను ఎన్నుకున్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ కార్యక్రమం

చెన్నూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) :ప్రధాని మోదీ జన్మదినం నుంచి గాంధీ జయంతి వరకు బీజేపీ నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం చెన్నూరు పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ నాయకులతో కలిసి పిచ్చి మొక్కలు, చెత్తా, చెదారాన్ని తొలగించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రధాని మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో తుమ్మ శ్రీపాల్, రాపర్తి వెంకటేశ్వర్, గర్రెపల్లి వెంకటనర్సయ్య, శివకృష్ణ, సాయికృష్ణ, చిరంజీవి పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గౌతమి నగర్‌లో గురువారం గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నైతం లక్ష్మణ్, పలువురు విద్యార్థుల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి ప్రతీక అని, ఆడప డుచులకు అత్యంత ప్రీతివంతమైన పండగ బతుకమ్మ అని తెలిపారు. పూలను పూజించే గొప్ప పండగ బతుకమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, సత్తయ్య, మధు, సంతోష్, వినోద్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యోగుల తాత్కాలిక బదిలీలతో ఉపశమనం

- ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తున్న ఉపాధ్యాయులు
- శాశ్వత చర్యలకూ చొరవ చూపాలంటూ విన్నపం
- 190 జీవోను స్వాగతిస్తున్న ఉద్యోగులు

మంచిర్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా బలవంతంగా ఇతర జిల్లాలు, జోన్లకు బదిలీ అయి ఇబ్బందులు పడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు తాత్కాలికంగా ఉపశమనాన్ని కలిగించే విధంగా ఉన్నాయి. 2021 డిసెంబరు 6న అప్పటి బీఆర్ఎస్ సర్కారు తెచ్చిన 317 జీవోతో స్థానికతను కోల్పోయి నాలుగేళ్లుగా ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపా ధ్యాయులను ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన విభజిం చేందుకు గాను 2021లో జీవో నెంబర్ 317ను విడుదల చేసింది. ఓ వైపు దీర్ఘకాలికంగా పెండింగ్ సమ స్యలు పరిష్కారానికి నోచుకోక పోవడం.. పదోన్నతులు లేక అసంతృప్తి తో ఉన్న ఉపాధ్యాయుల్లో బదిలీల జీవో తీవ్ర ఆందోళనకు గురి చేసింది. బదిలీ ప్రక్రియలో స్థానికతకు పరిగణలోకి తీసుకోకుండా సీనియారిటీ ప్రాతిపదికన ఉమ్మడి జిల్లాల పరిధిలోని ఇతర జిల్లాలకు కేటాయించే ప్రక్రియను చేపట్టింది. 2018 ఆగస్టు 30న రాష్ట్ర ప్రభుత్వం 124 జీవో విడుదల చేసి, రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కుతాయని పేర్కొ న్నప్పటికీ, 317 జీవో ద్వారా స్థానికతకు ప్రాధాన్యత లేకుండానే ఆప్షన్ల ప్రక్రిను ముగించింది. సీనియారిటీకి ప్రాధాన్యత ఇవ్వడంతో జూనియర్లకు తీరని నష్టం జరిగిందనే అభిప్రాయాలు వ్యక్తమ య్యాయి. ఉదాహరణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని మంచిర్యాల జిల్లాలో విద్యాభ్యాసం పూర్తిచే సిన స్థానికుడైన ఉపాధ్యాయుడు జూనియర్ పేరుతో కొమరంభీం జిల్లాలో, ఆదిలాబాద్ జిల్లాకో శాశ్వతంగా వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొనడంతో ఇబ్బందులు తప్పలేదు.

సొంత జిల్లా ఆశలు గల్లంతు...

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం 2016 లో జిల్లాలను విభజించి కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాలు ఉండగా వాటి సంఖ్యను 33 జిల్లాలకు పెంచింది. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇక తమ సొంత జిల్లాల్లోనే ఉద్యోగాలు చేసుకోవచ్చుననే తరుణంలో వారి ఆశలను గల్లంతు చేస్తూ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీలు చేపట్టింది. ఈ ప్రక్రియను ఉద్యోగ, ఉపాధ్యాయులు నేటికి..

మిగతా 7వ పేజీలో

నూతన జీవో జారీతో ఉపశమనం...



వేణుగోపాల్, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు

నాలుగేళ్లుగా స్థానికతను కోల్పోయి ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీ వో 190 జారీతో కొంతమేర ఉపశమనం లభిస్తుంది. ఇక తమకు స్థానికత లభించదనే భావనలో ఉన్న వారికి ప్రభుత్వ చర్యలు మానసిక ప్రశాంతత చేకూ రుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.

శాశ్వత చర్యలపైనా దృష్టిసారించాలి....



రాజేందర్, ఎస్జీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఇంతకాలం ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనం కలిగించింది. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వారికి కొంత కాలమైనా దగ్గరగా ఉండే అవకాశం లభిస్తుంది. తాత్కాలికంగా ఇతర జిల్లా బదిలీలు, డిప్యుటేషన్లకు అవకాశం కల్పించిన ప్రభుత్వం ఈ విషయమై శాశ్వత చర్యలు చేపడితే సమంజసంగా ఉంటుంది.

జిల్లాలో మోస్తరు వర్షపాతం నమోదు

మంచిర్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గడిచిన 24 గంటల వ్యవధిలో 64.2 మిల్లీ మీటర్ల గరిష్ఠ వర్షపాతం నమోదైంది. కాసిపేట మండ లంలో గరిష్ఠంగా 64.2 మి.మీ వర్షం కురియగా, తాండూరు మండలంలో 34.6 మి.మీ, బెల్లంపల్లిలో 32 మి.మీ, మంచిర్యాలలో 29.4 మి.మీ, భీమారం మండలంలో 20.4 మి.మీ, మందమర్రి మండలంలో 17.2 మి.మీ, నస్పూరులో 15.4 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఎల్లంపల్లిలో పెరుగుతున్న నీటి మట్టం...

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గతకొంతకాలంగా తక్కువ మొత్తంలో గేట్లు తెరిచి నీటిని గోదావరిలోకి వదు లుతున్నారు. ఐదారు రోజులుగా వరద తాకిడి పెరగడంతో గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో 38 గేట్లు తెరిచి 4,84,458 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి మట్టం 148 మీటర్లకుగాను ప్రస్తుతం 146.33 మీటర్ల వరకు నీరు ఉంది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎం సీలుకాగా, ప్రస్తుతం 15.706 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ప్రాజెక్టుకు ఎస్సారెస్పీ నుంచి 2,32,544 క్యూసెక్కులు, కడెం రిజర్వాయర్ నుంచి 6472 క్యూసెక్కుల నీరు చేరుతోంది. అలాగే ప్రాజెక్టు నుంచి మొత్తం 4,84,883 క్యూసెక్కులను బయటకు విడుదల చేస్తుండగా, హైద్రాబాద్ మెట్రో పాలిటన్ వర్క్స్ కోసం 304 క్యూసెక్కులు, ఎన్టీపీసీ అవసరాలకు 121 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక



ఎంపికైన బాల బాలికల కబడ్డీ జట్లు

నస్పూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా అండర్-16 కబడ్డీ బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు గురువారం పట్టణంలోని సాధన డిఫెన్స్ ఆకాడమీలో జరిగాయి. ప్రతిభ కనబర్చిన కబడ్డీ క్రీడాకారుల జిల్లా జట్లను ఎంపిక చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక పోటీలకు క్రీడాకారులు వచ్చారు. కబడ్డీలో నైపుణ్యం ప్రదర్శించి జిల్లా జట్లు స్థానం సాధించారు. ఎంపికైన జిల్లా జట్లు ఈ నెల 25 నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే 35వ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తాయి. ఈ ఎంపిక కార్యక్రమంలో శ్రీ సాధన స్పోర్ట్స్ అండ్ డిఫెన్స్ ఆకాడమీ చైర్మన్ పెంచాల శ్రీధర్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాంచందర్, ఇసీ మెంబర్ కార్తీక్, వ్యాయమ ఉపాధ్యాయులు రవీంద్ర, సదానందం, కిషన్, కుమార్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంపికైన బాలికల జట్టు...

జిల్లా కబడ్డీ బాలికల జట్టులో ఎంపికైన క్రీడాకారుల్లో నిరీక్ష, వేదన సాయి, అనన్య, అనిత, అరుణ్ జ్యోతి, రజిత, శ్రీ సంజన, అనందన, సుస్మిత, కార్తీక ప్రణవి, చంద్రస్మిత, కీర్తన, మనస్వీక, మానస, సాహిత, అక్షయ, పావని, రిశ్విత, సునంద, అక్షయలు ఉన్నారు.

ఎంపికైన బాలుర జట్టు...

జిల్లా కబడ్డీ బాలుర జట్టులో ఎంపికైన క్రీడాకారుల్లో రఘువర్ధన్, హరికృష్ణ, యశ్వంత్, రాజ్ కుమార్, చాయన్య, ఉదయ్, జేశ్వంత్, హర్షిత్, సాయి రిషిత్, వినయ్, రిషి కుమార్‌లు ఉన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్ల ధర్నా

నస్పూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : హాస్టల్స్ పని చేస్తున్న వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్ వర్కర్స్ డెయిలీ వైస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు సకాలంలో చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జీవో నంబరు 64ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కొడప మదునమ్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్‌లు మాట్లాడుతూ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో గిరిజన హాస్టల్స్ సుమారు 3070 మంది డైలీ వెస్ కాంటినిజెంట్ పార్ట్ టైమ్ వర్కర్లు పని చేస్తున్నారన్నారు. పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్కర్లు న్యాయమైన సమ్మె చేస్తుంటే గిరిజన శాఖ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వర్కర్ల న్యాయమైన హక్కులను తీర్చాలన్నారు. యూనియన్ అధ్యక్షకార్యదర్శులు లక్ష్మన్, చందు, నాయకులు బీంరావు, రమేష్, లక్ష్మన్, లక్ష్మీ, భాగ్య, సత్తక్క, మొండయ్య, శకుంతల, హాస్టల్స్ వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి స్నేహపూర్వకంగా మెదలాలి



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

లక్షెట్టిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సీనియర్, జూనియర్ అనేవి లేకుండా ప్రతీ విద్యార్థి స్నేహపూర్వకంగా ఉండాలని అప్పుడే జూనియర్ విద్యార్థుల్లో ఉండే ప్రతిభ సీనియర్ విద్యార్థులకు కూడా తెలుస్తుందని ప్రిన్సిపల్ ఆకుల కిరణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎస్‌పీ ఆర్ ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన శ్రీవైష్ణవి మహిళ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డేలో ప్రిన్సిపల్ మాట్లాడారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆట పాటలతో నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింత అభిన య్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు గురు బ్రహ్మ అవార్డులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ట్రస్మా నాయకులు

హాజీపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం (ట్రస్మా)ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు గురుబ్రహ్మ అవార్డులు ప్రదానం చేశారు. మండలంలోని వేంపల్లి, మంచిర్యాల గార్డెన్స్‌లో ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ భాస్కర్, జిల్లా రవాణశాఖ అధికారి సంతోష్ కుమార్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖర్‌రావు పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ సంఘంలో 150 పాఠశాలల సభ్యత్వం ఉండగా 120 పాఠశాలల ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు గురుబ్రహ్మ అవార్డులతో సన్మానిస్తున్నామని జిల్లాలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులను కూడ సన్మానించామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారి ఉదారి చంద్రమోహన్‌గౌడ్, ట్రస్మా రాష్ట్ర నాయకులు రాథోడ్ విస్నువర్ధన్‌రావు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య



విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటున్న డీఈవో యాదయ్య

భీమిని, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈవో యాదయ్య సూ చించారు. గురువారం మండలంలోని గట్టుపల్లి, కేస్లాపూర్, వడాల, కేజీబీవీ ఆశ్రమ బాలికల పాఠశాలలను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు అభ్యసనా సామర్థ్యాలపై చొరవ చూపి మెరుగైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరిశీలించి ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ అమలు విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో ఆహారం అందించే సరకుల నిల్వ గదిలో వంట సామగ్రి, స్టాక్ రిజిస్టర్, విద్యార్థుల హాజరు పట్టిక, వంట గది, భోజనశాలను పరిశీలించారు. వర్షాకాలంలో వ్యాధుల బారిన పడే అవ కాశం అధికంగా ఉంటుందని. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వంట పాత్రలు, బియ్యం శుభ్రం చేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ నిత్యం తాజా కూరగాయలను వినియోగించాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట ఎంఈవో కృష్ణమూర్తి, కేజీ బీవీ ప్రత్యేకాధికారి శారద, ఉపాధ్యాయులు ఉన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

చెన్నూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ఆచార్య రాజేంద్రసింగ్ అన్నారు. మండలంలోని కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. మారుమూల గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థులు వారి లక్ష్యాలను సాధించేందుకు డిగ్రీలో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. కళాశాలలోని అన్ని సౌకర్యాలను ఉపయోగించుకుని అధ్యాపకుల మన్ననలను పొందాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పత్యు ర్గన్, వైస్‌ప్రిన్సిపల్ కి శోర్‌కుమార్, అధ్యాపకులు చక్రపాణి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి) : తాండూర్ మండలంలో సెయింట్ థెరిసా పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందని, ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని గురువారం ఏడీకి లతకు విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ జీవోఎంఎస్ నంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా హైవే రోడ్డుపై పాఠశాలను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని, ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జుమ్మిడి గోపాల్, సల్మాన్ పాషా, నితీస్, శ్రీనివాస్, ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం..

కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నిరసన

నస్పూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. చెన్నూరు ని యోజక వర్గంలో ప్రజా సమస్యలపై స్వీకరించిన దాదాపు 40వేల ఫిర్యాదులను నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కార్యాలయ ఏవో రాజేశ్వర్‌కు గురువారం అందించారు.

ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో 16 రోజుల పాటు పార్టీ శ్రేణులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని ఆరో పించారు.ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో పరిస్థితి అధ్వానంగా మారిందని, తద్వార ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా తయారయిందన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాన ప్రతిపక్షంగా తాము ప్రశ్నిస్తున్నామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలు, చెప్పిన నాలుగు డిక్లరేషన్లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యే వరకు తాము ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బాల్క సుమన్, బీఆర్ఎస్ నాయకులు

పట్టణంలో కుక్కల బెడద

- పాదాచారులపై దాడులు
- పట్టించుకోని అధికారులు



మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీ స్టేజి నం. 2 రాజీవ్ నగర్ రోడ్డులో, పాత మంచిర్యాల పూరేళ్ల వాడలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. పాదాచారులను వెంబడిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలు భయటకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ నుంచి రాజీవ్‌నగర్‌కు వెళ్లాలంటే పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఇద్దరిపై దాడి కూడా చేసినట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నివారించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని కుక్కలు వింత వ్యాధి సోకి తిరుగుతున్నాయి. అలాంటి కుక్కల దాడికి గురై వింత రోగాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు.

చర్యలు తీసుకుంటాం:

సానిటరీ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం

కుక్కలను నివారించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. కాలనీల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. చర్యలు తీసుకుంటాం.

అధికారులు స్పందించాలి:

ముల్కల్ల సత్యనారాయణరెడ్డి



అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలి. రోడ్డుపై పదుల సంఖ్యలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చిన్న పిల్లలు తిరిగే సమయంలో దాడి చేసే అవకాశం ఉండి. ఇటీవల కాసిపేటలోట చిన్నారిపై కుక్కలు దాడి చేసిన ఘటన తెలిసిందే. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

క్రీడలతో మానసికోల్లాసం

లక్షెట్టిపేట, సెప్టెంబరు, 18(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఎంఈవో శైలజ అన్నారు. లక్షెట్టిపేట పట్టణంలోని ట్రీనిటి హైస్కూల్లో గురువారం నిర్వహించిన వార్షిక క్రీడా పోటీల ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ఈసంరదర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. రెండు రోజుల పాటు ఈక్రీడలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపారు. అనంతరం క్రీడా జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ డాన్ డోమినా, ప్రిన్సిపల్ ఏవి.జోసఫ్, వైస్ ప్రిన్సిపల్ రాహుల్, రోషన్, ఉపాధ్యాయులు,

నీడ కల్పించి యూరియా అందజేసి

దండేపల్లి సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నెల్కివెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద యూరియా కోసం వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కుర్చీలు వేసి యూరియా పంపిణీ చేసినట్లు ఏవో అంజిత్‌కు మార్ తెలిపారు. దండేపల్లి మండలానికి వచ్చిన 103 మెట్రిక్ టన్నుల యూరియా అందించామని తెలిపారు.

మూసివేత దిశగా ఏకోపాధ్యాయ పాఠశాలలు
- చదువుకు దూరమవుతున్న గ్రామీణ విద్యార్థులు
- ఆందోళనలో తల్లిదండ్రులు
7

ఇంటి నుంచే నమోదుకు అవకాశం
ఎంప్లాయిమెంట్ కార్డు పొందేందుకు ప్రత్యేక వెబ్‌సైట్
6

ఓటర్ల ముసాయిదా ప్రక్రియ పూర్తి చేశాం

ఎంపీడీవో సత్యనారాయణ



ఆంధ్రజ్యోతి: రానున్న స్థానిక ఎన్నికల ఓటర్ల ముసాయిదా ప్రక్రియ పూర్తి చేశారా?

ఎంపీడీవో: రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌ల ఎన్నికల ఓటర్ల ముసాయిదా ప్రక్రియ పూర్తి చేశాం. ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు?

ఎంపీడీవో: మండలంలోని 16 గ్రామ పంచాయతీ పరిధిలో 144 వార్డులు ఉండగా 22,182 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 11,163 మంది, 11016 పురుషులు, ఇతరులు 3 ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేశా రా?

ఎంపీడీవో: అన్ని గ్రామ పంచాయతీలకు బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేశాం. డ్రైన్‌లు, బావుల్లో తదితర ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిన చోట దోమల నివారణ కోసం పిచికారితో పాటు ఆయిల్ బాల్స్ వేస్తున్నాం.

- సిర్పూర్(టి), ఆంధ్రజ్యోతి

మిషన్ భగీరథ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ సిబ్బంది సమస్యలను అధికారులు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్‌లోని మిషన్ భగీరథ సిబ్బందిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఇంటి నుంచే నమోదుకు అవకాశం

ఎంప్లాయిమెంట్ కార్డు పొందేందుకు ప్రత్యేక వెబ్‌సైట్



వాంకిడి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ కార్డు ఇంటి నుంచే పొందే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోంది. ఇటీవల నిరుద్యోగులు నిరుద్యోగ యువకులు ఉపాధి కార్యాలయాల్లో తమ పేరును నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూప డంలేదు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పన లేకపోవడంతో వెనకడుగేస్తున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ తగ్గుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిరుద్యోగులు ఉపాధి కార్యాలయానికి వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకేందుకు వీలుగా అవకాశం కల్పించారు.

దీంతో ఇంటి వద్ద ఉంటూనే నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ కార్డు పొంద వచ్చు. రెన్యువల్ గడువు ను మార్పు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో నమోదు, ప్రభత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలపై ఉపాధి కార్యాలయ అధికారులు అవగాహన కూడా కల్పిస్తున్నారు. ఒకసారి అభ్యర్థి నమోదు చేసుకుంటే 54 ఏళ్ల వరకు గడువు ఉంటుంది. అభ్యర్థుల వయస్సు 61 నిండినప్పుడు కార్డుకు కాలం చెల్లుతుంది.

ఉద్యోగాల్లో ప్రాధాన్యం కోసం..

గతంలో ఉద్యోగాల్లో ప్రాధాన్యం కోసం తమ విద్యార్హతలతో ఎంప్లాయిమెంట్ కార్యాలయాలకు పరుగులు తీసి, చంతాడంత క్యూలైన్లలో నిలబడి దరఖాస్తులు చేసుకునే పరిస్థితి ఉండేది. పదో తరగతి పూర్తయితే చాలు వెంటనే ఎంప్లాయిమెంటు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ ప్రక్రియ స్వరూపంతో పాటు పేరుకు కూడా మార్చుకుంది. చేతిలో మొబైల్ ఉంటే.. నిరుద్యోగులు ఇంటి నుంచే కొలువులకు దరఖాస్తులతో పాటు కొలువుల వివరాలు తెలుసుకునే అవకా శాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.

ఈ విధానంతో నిరుద్యోగులకు వ్యయప్రయాసలు తగ్గిపోయాయి. కాగా గతంలో ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కచ్చితంగా ఉపాధి కార్యాలయంలో నమోదు తప్పని సరి ఉండేది. జిల్లా స్థాయి పోస్టులను అభ్యర్థుల విద్యార్హత, ఎంప్లాయి మెంట్ సీనియారిటీ ప్రాతిపదికన ఎంపిక ఉండేది. 1994 తర్వాత కొంత ప్రాధాన్యం తగ్గడంతో ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకునేందుకు అభ్యర్థులు వెనకాడుతున్నారు.

నమోదు ఇలా..

నిరక్షరాస్యులు, ఉన్నత విద్యావంతులు కార్డు పొందవచ్చు. డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. ఎంప్లాయ్‌మెంట్. తెలంగాణ. గౌట్. ఇన్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వస్తుంది. అన్ని వివరాలు నమోదు చేయాలి. అభ్యర్థులు కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎంప్లాయ్‌మెంట్ కార్డు పొందుతారు. కొత్తగా నమోదు చేసుకునే వారు ఫొటో, నివాస, విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు కాగితంపై సంతకం సిద్ధం చేసుకోవల్సి ఉంటుంది.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు



వందేభారత్ రైలును ప్రారంభిస్తున్న ఎంపీ గోడం నగేష్

కాగజ్‌నగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ అమలు చేస్తేన్న సంస్కరణల వల్లే రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఎంపీ గోడం నగేష్ అన్నారు. వందేభారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు హాల్టింగ్‌ను గురువారం కాగజ్‌నగర్‌లో ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేరుగాంచిన వందేభారత్ రైలు కాగజ్‌నగర్‌లో హాల్టింగ్ ఇచ్చేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చించామని అన్నారు. కాగజ్‌నగర్ వాసులకు ఎంత ఉపయోగంగా ఉండే ఈ రైలు హాల్టింగ్ నిరీక్షణకు తెరపడినట్టు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన సంస్కరణల ఫలితంగానే నూతన రైళ్లు వచ్చినట్టు చెప్పారు. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే ఈ రైలు ఇటీవల మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు హాల్టింగ్ ఇచ్చారని, ఇప్పుడు కాగజ్‌నగర్‌కు కూడా వచ్చిందని తెలిపారు. కాగజ్‌నగర్‌కు మరిన్ని రైళ్లను హాల్టింగ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నాయకత్వంలో రైల్వేలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.60 కోట్ల నిధులు కేటాయించడం అభినందనీ యమని అన్నారు. కాగజ్‌నగర్ నుంచి కోల్‌కత్తా వెళ్లేందుకు, కాగజ్‌నగర్ నుంచి సికింద్రాబాద్‌కు మరో రైలు స్పెషల్ రైలు వేయాలని కోరారు. సిర్పూర్(టి) రైల్వేస్టేషన్‌ను ప్యాసింజర్, ఇతర రైళ్లను హాల్టు చేయా లని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం ఎం గోపాల్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలంతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య



పృథ్వీరాజ్(ఫైల్)

బెల్లంపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రావడం లేదన్న మనోవేదనతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం బెల్లంపల్లిలో చోటు చేసుకుం ది. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని అంబేద్కర్ రడగంబాల బస్తీకి చెందిన పృథ్వీరాజ్(37) కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 2018 లో సుప్రియ వివాహం చేసుకున్నాడు. కొంతకా లంగా దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో పాటు పృథ్వీరాజ్ మద్యం తాగి తరుచూ భార్యతో గొడవపడుతుండేవాడు. దీంతో సుప్రియ మూడు నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి భార్య కాపురానికి రాకపోవడంతో పృథ్వీరాజ్ మద్యానికి బానిసై బుధవారం రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివే సుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పృథ్వీరాజ్ తల్లి కల్పన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): బాలికపై లైంగికదాడికి పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో కేసు కింద 20 ఏళ్ల జైలు శిక్ష, రూ. 20 వేల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ గురువారం తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని ఓ మండలానికి చెందిన బాలిక(9) తన అమ్మతో పాటు అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటోంది. వీరి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండే మరప రామేశ్వర్(23) అనే వ్యక్తి సదరు బాలికకు 2023 డిసెంబర్ 10న మాయ మాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ బాలిక తనకు కడపు నొప్పి విపరీతంగా వస్తుందని తల్లికి 12వ తేదీన చెప్పింది. దీంతో తల్లి ప్రశ్నించగా తనపై జరిగిన లైంగిక దాడికి సంబంధించిన వివరాలు తెలిపింది. బాధితురాలి తల్లి జైనూరు పోలీసు స్టేషన్‌లో అదే రోజు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై సందీప్ కేసు నమోదు చేశారు. డీఎస్పీ వెంకటరమణ, సీడీవో అండ్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై పి రాంసింగ్ సాక్షులను హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో నిందితుడు రామేశ్వర్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. కేసులో నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన ప్రస్తుత డీఎస్పీ చిత్తరంజన్, సీఐ రమేశ్, ఎస్సై రవికుమార్, కోర్టు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

మూగ యువతిపై లైంగిక దాడి..

నిందితుడికి 20 ఏళ్లు జైలు

భీమారం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : చెవుడు, మూగ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి మంచిర్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ. 12,500 జరిమానా విధించినట్లు భీమారం పోలీసులు గురువారం తెలిపారు. భీమారం మండలానికి చెందిన యువతి తల్లి 2022 ఏప్రిల్‌లో తన భర్తపై పెట్టిన కేసు గురించి చెన్నూరు కోర్టుకు వెళ్తూ తన కూతురును తన తల్లి గారింటి వద్ద ఉంచింది. ఈ క్రమంలో యువతి కూల్ డ్రింక్ కొనుక్కోవడానికి బయటకు వెళ్లింది. యువతి మళ్లీ రాకపోవడంతో కుటుంబీకులు వెతుకుతుండగా సమీపంలో ఉన్న ఓ ఇంటి వద్ద యువతి చెప్పులు కనిపించడంతో అక్కడకు వెళ్లి ఇంటి తలుపులు తీసి చూసారు. యశ్వంత్ అలియాస్ బన్నీ అనే యువకుడు యువతిపై అత్యాచారం చేసినట్లు గుర్తించారు. జరిగిన విషయాన్ని యువతి తన సైగలతో చెప్పడంతో బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భీమారం అప్పటి ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి శ్రీరాంపూర్ సీఐ రాజు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. అదే రోజు నేరస్థుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. మంచిర్యాల ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరగగా నేరం రుజువు కావడంతో జడ్జి లాల్‌సింగ్ శ్రీనివా సనాయక్ నిందితుడు యశ్వంత్ అలియాస్ బన్నికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.12,500 జరిమానా విధించారు. బాధితురాలికి రూ. 7 లక్షలు ఇప్పించాలని ఆదేశించారు. నేరస్థుడికి శిక్ష పడానికి కృషి చేసిన సీఐ వేణుచం దర్, ఎస్ఐ శ్వేత, సీడీవో ధర్మయ్య, లైజన్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ గోవింద్‌రావురావులను రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా, డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్లు అభినందించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు


కౌటాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ధనవంతులకు అవసరమైన రైలు సౌకర్యం కాదని, పేదలకు బస్సు సౌకర్యం కల్పించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య అన్నారు. మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు గురువారం కౌటాల భారీ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు పేదలను చిన్న చూపు చూస్తూ పెద్దల కోసం ఖరీదైన రైలు సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. రైలు సౌకర్యం కలిపిస్తే ఎవరు చెప్పడం లేదని కానీ ముందుగా మారు మూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రెండు నెలలుగా రోడ్డు బాగు లేక తుమ్మిడిహెట్టికి ఆర్టీసీ బస్సు వెళ్లడం లేదని అన్నారు. దీంతో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ దిలీప్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, వసంత్‌రావు, మధుకర్, బ్రహ్మయ్య, బాపు, మనీష్, బాజీరావు, శైజల, రవీందర్ గౌడ్, రమేశ్, శ్రీనివాస్, తిరుపతి, భీమయ్య, లాంచ్ పటేల్, సంతోష్, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కస్టడీలో

ఎస్‌బీఐ స్కామ్ నిందితులు

● బ్యాంకులో పునర్విచారణ

చెన్నూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు ఎస్‌బీఐ బ్యాంకు 2లో జరిగిన భారీ స్కామ్‌పై పోలీసులు, బ్యాంకు అధికారులు గురువారం మళ్లీ విచారణ చేపట్టారు. బ్యాంకు కేసులో 44 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితులు క్యాషియర్ నరిగె రవీందర్, బ్యాంకుమేనేజర్ వెన్నపు రెడ్డి మనోహర్, బ్యాంకు తాత్కాలిక ఉద్యోగి (అటెండర్) లక్కాకుల సందీప్‌లను జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని వారిని బ్యాంకుకు తీసుకువచ్చి పునర్విచారణ(సీన్ రీ కన్‌స్ట్రక్షన్) చేపట్టారు. గోల్డ్‌లోన్ వినియోగదారులకు సంబంధించిన బంగారం లాకర్ల నుంచి ఎలా చోరీ చేశారు, బినామీ వ్యక్తులపై ఎలా గోల్డ్‌లోన్ తీసుకున్నారు. ఏటీఎంలలో లోడ్ చేయాల్సిన మనీని ఎలా పక్కదారి పట్టించారు అనే అంశాలపై జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బ్యాంకు రీజనల్ మేనేజర్ రితీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపారు. బ్యాంకులో లూటీ చేసిన 20 కిలోల బంగారాన్ని వివిధ ప్రైవేటు బ్యాంకుల్లో ఎలా తాకట్టు పెట్టారు అనే కోణాలపై నిశితంగా విచారణ కొనసాగించారు. బ్యాంకు ఆడిటింగ్‌సమయంలో ఆడిటింగ్‌కు వచ్చిన అధికారులను ఎలా పక్కదారి పట్టించారు అనే అంశాలపై విచారణ కొనసాగింది. బ్యాంకు స్కామ్‌కేసులో ప్రధాన నిందితులను విచారణ నిమిత్తం పోలీసులు బ్యాంకుకు తీసుకువస్తున్నారన్న సమాచారంతో గోల్డ్‌లోన్ బాధితులు బ్యాంకు వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. కేసు జరిగి దాదాపు నెల రోజులు గడుస్తున్నా తాకట్టు పెట్టిన బంగారం ఎప్పుడిస్తారు అని వారు బ్యాంకు అధికారులను ప్రశ్నించారు. వచ్చే దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను తిరిగి ఇవ్వాలని మహిళలు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో బ్యాంకు ముందు ధర్నాకు దిగుతామని వారు హెచ్చరించారు. బ్యాంకువద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విచారణ అనంతరం నిందితులను జైలుకు తరలించారు.



ఈపీ ఆపరేటర్లకు త్వరలో పదోన్నతులు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఓసీపీలలో పని చేసే ఈపీ ఆపరేటర్లకు త్వరలో పదోన్నతులు కల్పించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్‌కవేషన్ కేటగిరి-డి నుంచి ఎక్స్‌కవేషన్ కేటగిరి-సి, ఎక్స్‌కవేషన్ కేటగిరి-సి నుంచి ఎక్స్‌కవేషన్ కేటగిరి-బికి పదోన్నతులు కల్పిస్తామని పేర్కొన్నారు. దీనివలన 150 మంది ఆపరేటర్లకు పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. కేటగిరి-డిలో రెండేళ్ల సర్వీసు పూర్తి చేసినవారికి కేటగిరి-సీ, కేటగిరి-సీలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారికి కేటగిరి-బీ పదోన్నతులు ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ఒక్కసారికి కల్పిస్తామన్నారు. గతంలో ఆయా కేటగిరీల ఈపీ ఆపరేటర్లకు ప్రాక్టికల్ పరీక్ష, అసెస్‌మెంట్ నివేదికను అనుసరించి, ఖాళీలను బట్టి పదోన్నతులు కల్పిస్తుండగా, ఈసారి మినహాయింపు ఇచ్చారు. ఇటీవల జరిగిన 30వ సీఎండీ స్థాయి, 50వ డైరెక్టర్(పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు సం ఘం ఏఐటీయూసీ ఇచ్చిన ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎండీ తెలిపారు.

వేతనాలు లేక కాంట్రాక్టు కార్మికుల ఇబ్బందులు

ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం పోచమల్లు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మూడు నెలలుగా వేతనాలు లేక కాంట్రాక్టు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం పోచమల్లు అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో ఓబీ వెలికితీస్తున్న సీఆర్ఆర్, ఉదయ్ కంపెనీ యాజమాన్యం తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మికులు విధులు బహిష్కరించి చేస్తున్న ఆం దోళనకు ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం. పోచమల్లు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 600 మంది కాంట్రాక్ట్ కార్మికులు మూడు నెలలుగా వేతనాలు లేకుండా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. నిబంధనల ప్రకారం హైపవర్ కమిటీ వేతనాలు అందిం చకుండా అరకొర వేతనాలు ఇస్తున్నారన్నారు. అయినా కుటుంబాల పోషణకు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. వెంటనే డబ్బులు అందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

జీఎం కార్యాలయాల

ముట్టడిని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య

శ్రీరాంపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జీఎం కార్యాలయాల ముట్టడిని శుక్రవారం నిర్వహించనున్నామని, విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి. సీతారామయ్య అన్నారు. ఏరియాలోని ఆర్కే 7, ఎస్ఆర్‌పీ 3 గనులపై గురువారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దసరా పండుగ సమీపిస్తున్నా యాజమాన్యం లాభాల వాటాపై కనీసం ప్రకటన కూడా చేయడం లేదన్నారు. బోర్డు సమావేశం జరిగి నెల కావస్తున్నా ప్రకటనపై ఇంకా మీనమేషాలు లెక్కించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. గతంలో అంగీకరించిన డిమాండ్లను నెరవేర్చడంలోనూ తాత్సారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా గురువారం జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా, ముట్టడి నిర్వహించనున్నామని, కార్మికులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలో ఉప ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి సంపత్, పిట్ కార్యదర్శులు మురళీ చౌదరి, మారపల్లి సారయ్యతదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యం పెన్షన్ ముందుగా చెల్లించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): యాజమాన్యం సెప్టెంబరు నెల పెన్షన్‌ను బొగ్గు పెన్షనర్లకు ముందస్తుగా చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అ సోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందర్ వేణుమాధవ్ గురువారం ఒక ప్రక టనలో కోరారు. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు వరుస సెలవులు వస్తున్నందున ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాని కోరారు.

40 శాతం లాభాల వాటా చెల్లించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సింగరేణి యాజమాన్యం లాభాల వాటాపై ప్రకటన చేసి కార్మికులకు 40 శాతం చెల్లించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం యూనియన్ కార్యాలయంలో నిర్వహిచారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 5 వేల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయని ప్రకటించినా, కార్మికుల వాటా ఎంతో ఆరు నెలలుగా చెప్పడం లేదన్నారు. దసరా వస్తున్నా ఇంతవరకు డబ్బులు పంపిణీ చేయకపోవడం సరికాదన్నారు. 40 శాతం వాటాను కార్మికులకు అందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యాజమాన్యం చర్యలు తీసుకోవా లని కోరారు. ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి రాగం రాజేందర్, నాయకులు మంద కమలాకర్, మేకల స్వామి, జెల్ల తిరుపతి, మోతె ఓదెలు, కుంట రాజు, కిరణ్ కుమార్, కుమ్మరి చంద్రశేఖర్, చల్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

సింగరేణిలో క్రీడలకు అధిక ప్రాధాన్యం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు కంపెనీ స్థాయిలో రాణించాలని జీఎం ఎం. శ్రీనివాస్ అన్నారు. ఉద్యోగుల వార్షిక క్రీడల్లో భాగంగా కబడ్డీ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. కంపెనీ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను పరిచయం సేరుకుని క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, సింగరేణిలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఉందన్నారు. క్రీడాకారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, క్రీడల గౌరవ కార్యదర్శి సృజన్ పాల్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి కొమురయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసయ్య, జనరల్ కెప్టెన శ్రీనివాస్, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్, కబడ్డీ కెప్టెన్ కార్తీక్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



పోశం(ఫైల్)

దహెగాం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం పీకల గుండం గ్రామంలోని చర్చి గూడెంకు చెందిన రైతు గోమాస పోశం(60) గురువా రం విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. కుటుంబ సభ్యులు, ఎస్సై తెలి పిన వివరాల ప్రకారం.. పోశం తన భార్య లచ్చుబాయితో కలిసి తన పొలం పనులు చేయడానికి వెళ్లాడు. కొద్ది సేపు పనులు చేసిన అనంతరం నీరు తాగేందుకు పొలంలో ఉన్న బోరువద్దకు వెళ్లి విద్యుత్ మోటా రును ఆన్ చేయగా షాక్‌కు గురై అక్కడే పడి పోయాడు. భర్త నీటిని తాగేందుకు వెళ్లి ఎంతకు రాక పోవడంతో లచ్చుబాయి వెళ్లి చూసింది. విద్యుత్ మో టారు వద్ద విద్యుదాఘాతానికి గురై పడి పోయి కనిపించాడు. దగ్గరకు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. పోశం కుమారుడు అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రేపు నెట్‌బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం జూనియర్ బాలబాలికలు, సీనియర్ పురుషులు, మహిళలకు జిల్లా స్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీబీన్ అహ్మద్, కార్యదర్శి తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు వివరాలకు 9949300668లో సంప్రదించాలని వారు సూచించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆటో స్టాండ్ స్థలం పరిశీలన



ఆటోస్టాండ్ స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మనోజ్

బెల్లంపల్లి, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆటో స్టాండ్ స్థలాన్ని గురువారం సబ్‌కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆటో డ్రైవర్లు సబ్ కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లారు. ఇటీవల మున్సిపల్ అధికారులు ఆటోస్టాండ్ స్థలం నుంచి రహదారి ఏర్పాటు చేస్తామని భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. 30 ఏళ్లుగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకొని ప్రయాణికులను వివిధ గ్రామాలకు చేరవేస్తూ జీవనోపాధి పొందుతున్నామని పేర్కొన్నారు. శాశ్వతంగా ఆటో స్టాండ్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు రాంకుమార్,తోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సహకార అధికారిని కలిసి..శుభాకాంక్షలు తెలిపి



మొక్కను అందిస్తున్న టీఎన్‌జీవోఎస్ నాయకులు

నస్పూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల బాధ్యతలు చేపట్టిన సహకార శాఖ జిల్లా అధికారి రాథోడ్ బిక్కును గురువారం టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో టీఎన్‌జీవోఎస్, హౌసింగ్ సొసైటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నాయకులు, సభ్యులు రామ్మోహన్‌రావు, మల్లయ్య, బాబూరావు, తిరుపతి, సునిత, సురేందర్, గోపాల్, రాజేందర్. ప్రసాద్ పాల్గొన్నారు.

మూసివేత దిశగా..

ఏకోపాధ్యాయ పాఠశాలలు



- చదువుకు దూరమవుతున్న గ్రామీణ విద్యార్థులు
- ఆందోళనలో తల్లిదండ్రులు

కాసిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 202 ఏకోపాధ్యాయ పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. 59 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రెండంకెల స్కోరు దాటడం లేదంటే అతిశయోక్తి కాదు. ఈ పాఠశాలలను విలీనం పేరుతో ఎత్తివేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీని వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులకు దూర మవుతున్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపుదల పేరుతో ఏకోపాధ్యాయ పాఠశాలలను విలీనం చేస్తుండడంతో విద్యార్థులను ముఖ్యంగా బాలికలను చదువుకు దూరం చేస్తుంది. విలీనం కాకుండా పాఠశాలలకు పునరుజ్జీవనం తీసుకువచ్చి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేలా వ్యవస్థను నిర్మించాలి. ఇదే రేపటి పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తుందని విద్యావేత్తలు అంటున్నారు.

ఈ విద్యా సంవత్సరంలో కాసిపేట మండలంలోని సండ్రల్ పాడ్, దుబ్బగూడెం(కే) ఎంపీపీ పాఠశాలలతో పాటు నాయకపు గూడ (డీ), కొండాపూర్ యాప్ టీడబ్ల్యూపీఎస్ పాఠశాలలు మూతపడ్డాయి. అలాగే జన్నారం మండలంలోని బంగారుగూడ, సోముగూడ, కొత్తకొమ్ము గూడెం, దేవునిగూడెం, నాయకపుగూడ (ఇందనపల్లి) టీడబ్ల్యూపీఎస్ పాఠశాలలను మూసివేశారు.

ఆందోళన కలిగిస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలలు

కేంద్ర విద్యాశాఖ, ఉమ్మడి జిల్లా విద్యా సమాచార వ్యవస్థ (యుడైస్) 2024-25 నివేది కలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 202 ఏకోపా ధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. విలీనం సమస్య తో పాటు ఒకే టీచర్ పాఠశాలలో ఉండడంతో సంక్షోభం మరింత తీవ్ర మైంది. ఈ పరిస్థితుల్లో ఒక టీచర్ ఎన్నో తరగతులకు సబ్జెక్టు బోధిం చడంతో పాటు పరిపాలన పనులు చూసుకోవాల్సి రావడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పాఠశాలలు 38 శాతం ఉండడం ఆందోళన కలిగిస్తుంది. పాఠశాలలు ఊరికి దూరంగా ఉండడం, ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో బాలికల విద్య తీవ్రంగా దెబ్బతింటుం ది. జిల్లాలో ఉన్నత, ప్రాథమిక స్థాయి బాలికల డ్రాపౌట్ పెరిగి పోతుంది. 16,18 సంవత్సరాల వయస్సు గల బాలికల డ్రాపౌట్ పెరగడంతో బాల్య వివాహాలు, వలసలు, భద్రత లోపాలు పెరిగి ఆడపిల్లలు జీవితాలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నాయి.



కాసిపేట మండలం సండ్రల్‌పాడ్‌లో మూత పడిన ఎంపీపీ పాఠశాల

రాజకీయ ఎజెండాకు విద్య బలి

విద్యను రక్షించాల్సిన ప్రభుత్వాలు విద్యను రాజకీయ ఎజెండాలకు వాడుకుని నాణ్యమైన చదువులను నిర్వీర్యం చేస్తున్నాయి. నూతన విద్యా విధానం 2020 పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించిన క్లస్టరింగ్ స్కూల్ కాంప్లెక్స్ మోడల్ స్కూల్‌కు మద్దతు ఇస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా సింగిల్ స్కూళ్ల విలీన విధానాన్ని ప్రోత్సహిస్తూ కొనసాగిస్తోంది. సమస్యలకు శాశ్వత పరిష్కారాలను అన్వేషించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతో విద్యావ్యవస్థ మరింత బలహీన పడింది. దీన్ని రక్షించేందుకు రాజకీయ ఎజెండాలు మాని విద్యా వ్యవస్థకు ప్రత్యేక నిధులను కేటాయించాలి.

చదువుకు దూరమవుతున్న బలహీన వర్గాల పిల్లలు

ప్రభుత్వ బడుల్లో 70 నుంచి 75 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ సమూహాల పిల్లలే అధికంగా చదువు కుంటున్నారు. విలీనం ఒకే టీచర్ వ్యవస్థ వల్ల ఎక్కువ గా చదువు నష్టపోయేది బడుగు బలహీన వర్గాల పిల్లలే. ఈ వర్గాల పిల్లలు విద్య ద్వారా ఎదగాలని ఆశ పడుతున్న సమయంలో పాలకుల తప్పుడు నిర్ణయాలు వారి భవిష్యత్‌ను నాశనం చేస్తున్నాయని సామాజిక విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు.

ఇలా చేస్తే ప్రయోజనం

హేతుబద్ధీకరణ పేరుతో కొనసాగించే ప్రయోగాలను వెంటనే నిలిపివేయాలి. పాఠశాలలను ఎత్తివేయడం కాదు, తిరిగి తెరుచుకోవాలని సమయం చెబుతుంది. ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలి. తగిన సంఖ్యలో ఉపాధ్యాయులను నియ మించి దూర ప్రాంతాల పాఠశాలలకు రవాణా సౌకర్యం కల్పించాలి. బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. నిజమైన మార్పు స్కూల్ స్థాయి నుంచే మొదలు కావాలి. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే తీర్చి దిద్దుతారనే నానుడిని నిజం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రభుత్వం విద్యావ్యవస్థలను పటిష్ట పర్చాలి. రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌లో విద్యారంగానికి కనిష్ఠంగా పది శాతం బడ్జెట్ కేటాయించాలి.

మూసివేతను విరమించుకోవాలి

డి. శ్రీకాంత్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



ప్రభుత్వ పాఠశాలలను విరమించుకునే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని చెప్పి వారిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఖాళీగా ఉ న్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయకుండా విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడాన్ని వెంటనే విరమించుకోవాలి. ప్రీప్రైమరీ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించి టీచ ర్లను నియమించాలి. ప్రభుత్వ విద్యను బలోపేతం చే సేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

ఉద్యోగుల తాత్కాలిక బదిలీలతో ఉపశమనం..

(5వ పేజీ తరువాయి)

జీర్ణించు కోలేకపోతున్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉండగా, కేవలం ఉద్యోగుల విభజన మాత్రం హడావుడిగా చేపట్టడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా మండిపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో సీనియారిటీ జాబితాలు పూర్తికాకముందే ఉపాధ్యాయుల నుంచి ఆప్షన్లు తీసుకోవడం, బదిలీల జాబితాలో నెలకొన్న తప్పుల సవరణ పూర్తిస్థాయిలో చేపట్టకుండానే ఆప్షన్లను ముగించడంతో విమర్శలు రాజ్యమేలాయి. దీంతో సీనియారిటీ జాబితాలో తన పేరు ఏ నెంబరులో ఉందో, తన కంటే ముందు, వెనక ఎంత మంది ఉన్నారో తెలియక ముందే ఉమ్మడి జిల్లా పరిధిలోని కొత్తగా ఏర్పడ్డ జిల్లాల్లో ప్రయారిటీ ప్రకారం జిల్లాల ఆప్షన్లన ఇవ్వాల్సి వచ్చిందని అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

జూనియర్లను పుట్టి ముంచిన జీవో...

హడావుడిగా తీసుకొచ్చిన 317 జీవో కారణంగా జూనియర్లు తమకు తీరని అన్యాయం జరిగిందనే భావనలో ఉన్నారు. తాము పుట్టి పెరిగిన జిల్లాలో కాకుండా అలాట్ చేయబడే ఇతర జిల్లాలో శాశ్వతంగా స్థానికులుగా మారడాన్ని జూనియర్లు నేటికీ జీర్ణించుకోలేక పోతున్నారు. జిల్లాలో 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించి మొత్తం 4500 పై చిలుకు ఉద్యోగ, ఉపాధ్యాయులు పని చేస్తుండగా, వారిలో సింహభాగం ఉపాధ్యాయులే ఉన్నారు. జిల్లాలో 2840 ఉపాధ్యాయ పోస్టులు మంజూరుకాగా 2500 మంది వరకు పని చేస్తున్నారు. వీరిలో వందల సంఖ్యలో జూనియర్లు ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లి ఇబ్బందులు పడుతున్నారు. వీరి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం ఈ విషయమై అధ్యయనం చేసి, ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఇందులో భాగంగా జీవో 317తో ఇబ్బందులు పడుతున్న వారికి తాత్కాలిక ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం జీవో 190ని ఇటీవల జారీ చేసింది. ఇందులో భాగంగా ఖాళీలు ఉన్న చోట తాత్కాలిక బదిలీలు, డిప్యూటేషన్లకు అనుమతించాలని నిర్ణయించింది. ఈ బదిలీల్లో కూడా గరిష్టంగా మూడేళ్ల వరకు అనుమతిస్తుండటంతో కొంతైనా ఉపశమనం లభిస్తుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్త మవుతున్నాయి.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జైపూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : జైపూర్ మండలంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి కావేరి పార్థు జాతీయ స్థాయి మిని హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కోల నాగేశ్వర్ రావు తెలిపారు. ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి 17వ మిని హ్యాండ్ బాల్ పోటీల్లో పార్థు పాల్గొని ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 26 నుంచి 29 వరకు హైద్రాబాద్‌లోని నిజాం కాలేజీలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటాడన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థిని పీడీ సంతోష్, పీఈటీ శ్రీనివాస్, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్రవంతి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మహిపాల్, హౌస్ మాస్టర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు అభినందించారు.

భూగర్భ గనులతోనే సింగరేణి సంస్థకు మనుగడ



కాసిపేట 2వ గనిపై మాట్లాడుతున్న ఏఐటీయూసీ డిప్యూటి జనరల్ సెక్రటరీ సమ్మయ్య

కాసిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : సింగ రేణిలో కొత్త భూగర్భ గనులు ఏర్పాటు చేయడం వల్లనే సంస్థ మనుగడ కొనసాగుతుందని ఏఐటీయూసీ డిప్యూటి జనరల్ సెక్రటరీ ముష్కె సమ్మయ్య అన్నారు. గురువారం కాసిపేట 2వ గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. సింగరేణిలో అంతరించి పోతున్న భూగర్భ గనుల వల్ల కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందన్నారు. యాజమాన్యం కొత్త భూగర్భ గనులను ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కులపై యాజమాన్యం ప్ర త్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్క రించే దిశగా సంస్థ పనిచేయాలన్నారు. సింగరేణి లాభాలను వెంటనే ప్రకటించి లాభాల వాటాను 35 శాతం ప్రకటిం చాలన్నారు. కార్మికుల సొంతింటి పథకం అమలు చేయాలని, పెరి క్స్ పై ఇన్‌కంటాక్స్‌ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. కార్మికుల మారు పేర్ల సమస్య, డిస్మిస్ కార్మికుల సమస్యలతో పాటు పలు సమస్యలపై యాజమాన్యం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఈ నెల 19న జీఎం కార్యాలయాల ముట్టడి ఉంటుం దని, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏఐటీ యూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కాసిపేట 2వ గని పిట్ కార్యదర్శి శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి వెంకటేష్, చారి, శ్రీనివాస్, రాజకొమురయ్య, నీలయ్య, అంజద్ ఖాన్ పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి తహసీల్దార్ భరోసా



దివ్యాంగురాలి నుంచి దరఖాస్తు తీసుకుంటున్న తహసీల్దార్

మందమర్రిరూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తనకు ఇల్లు లేదని డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇప్పించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయానికి ఓ దివ్యాంగు రాలు ఆటోలో వచ్చింది. విషయం తెలుసు కున్న తహసీల్దార్ స్వయంగా ఆమె వద్దకు వెళ్లి పిటీషన్‌ను స్వీకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఎస్పీ నా యకుడు ముల్కల రాజేందర్ తహసీల్దార్ మానవత్వం ఉన్న మనిషి అని కొనియాడారు. మండల గిర్దావర్ గణపతి పాల్గొన్నారు.

వ్యభిచారం కేసులో నలుగురు అరెస్టు

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణం సూర్యనగర్‌లో వ్యభిచారం చేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సూర్యనగర్‌లో వ్యభిచారం చేస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరితో పాటు, ఇద్దరు విటులను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నకిలీ సిగరేట్ల పట్టివేత

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) పట్టణంలో నకిలీ సిగరేట్లను విక్రయిస్తున్న కిరాణ, జనరల్ స్టోర్‌లపై ఇంటర్నేషనల్ కార్పొరేట్ విజిలెన్స్ అధికారులు నాగేశ్వర్‌రావు, రమాకాంత్, ఎస్‌ఐ తిరుపతి దాడులు నిర్వహించారు. పట్టణంలోని ఓ కిరాణ దుకాణం, జనరల్ స్టోర్‌లలో నకిలీ గోల్డ్‌ప్లాక్ సిగరేట్లను స్వాధీనం చేసుకున్నారు. యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యూరియా కోసం రైతుల ఆందోళన





కోటపల్లిలో యూరియా కోసం రాస్తారోకో చేస్తున్న రైతులు.. భీమినిలో బారులు తీరిన రైతులు

- కోటపల్లిలోరోడ్డుపై బైఠాయించిన రైతులు
- సిర్సాలో చెప్పుల వరుస

కోటపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : యూరియా కోసం రైతులు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ కేంద్రానికి 444 బస్తాలు రాగా సుమారు 1100 మంది రైతులు కేంద్రానికి చేరుకున్నారు. ఒక్కొక్కరికి ఒక్కో బస్తా పంపిణీ చేయగా మిగితా 660 మంది రైతులు తమకు యూరియా ఏదంటూ చెన్నూరు-కోటపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. రహదారిపై బైఠాయించడంతో ఎటు వాహనాలు అటే నిలిచిపోయాయి. దీంతోచెన్నూరు రూరల్ సీఐ బన్సీలా ల్‌తోపాటు వ్యవసాయ శాఖ అధికారులు రైతులను సముదాయించి ఎట్టకేలకు గొడవను విరమింపజేశారు. రైతులను రైతువేదికలోకి తీసుకువెళ్లి మళ్లీ వచ్చే యూరియా కోసం ముందస్తుగా టోకెన్‌లు అందించారు. అలాగే మల్లంపేట గ్రామంలో 888 యూరియా బస్తాలు రాగా పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేశారు. సిర్సా గ్రామంలో 666 బస్తాలు రాగా సుమారు 1200 మంది రైతులు యూరియా పంపిణీ కేంద్రానికి వచ్చి గంటల కొద్ది నిరీక్షించారు. ఓ వైపు ఎండ ఉండడంతో ఏదుల బందం గ్రామానికి చెందిన దుర్గం లచ్చక్క అనే మహిళ స్పృహ తప్పి పడిపోగా ఆమెను ఆసుపత్రికి తరలించారు. దీంతో రైతులు చెట్ల కిందకు చేరుకుని చెప్పుల వరుస పెట్టారు. ఇక్కడ సరిపడ అందకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. కాగా వీరి బాధలు చూడలేక గ్రామానికి చెందిన ఏటం బాపు, రాజయ్య, యువ నాయకుడు హరీష్‌రెడ్డిలు రైతులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఉదయం నుంచే సిర్సాలో రైతు వేదికకు చేరుకున్న అన్నదాతలు నిరీక్షించారు. ఈ ఇబ్బందులు తొలగేదెప్పుడు, ఈ కష్టాలు ఇంకెన్నాళ్లు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

బారులు తీరిన రైతులు

భీమిని : యూరియా బస్తాల కోసం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రం వద్ద గురువారం రైతులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. మండలానికి 266 యూరియా బస్తాలు రావడంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఉదయం 6 గంటల నుంచి వరుస కట్టారు. అయితే రైతులకు టోకెన్లను కేటాయించారు. ఒక్కో రైతులు కేవలం ఒక బస్తా మాత్రమే పంపిణీ చేపట్టడంతో ఆందోళన చేశారు. తాండూర్ సీఐ దేవయ్య, ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ చేశారు. ఇప్పటికైనా రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందేలా అధికారులు చొరవచూపాలని కోరారు. మండలంలో వచ్చిన రైతుల్లో సగం మందికి పైగా యూరియా అందక వెనుదిరిగారు. యూరియా పంపిణీ కేంద్రం వద్ద జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి సురేఖ రైతులకు నచ్చచెప్పుతూ యూరియా పంపిణీ చేశారు. ఏవో యమునా దుర్గ, ఏఈవో వినోద్ కుమార్, కార్తీక్, అఫ్రోజ్ ఉన్నారు.

చెన్నూరు : మండలంలోని శివలింగాపూర్, అంగ్రాజ్‌పల్లి, కొమ్మెర గ్రామాలకు ఒక్కో గ్రామానికి పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం 222 యూరియా బస్తాలు వచ్చాయి. ఆయా గ్రామాల్లోని రైతు వేదికల వద్ద ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తాను వ్యవసాయా ధికారులు పంపిణీ చేశారు. యూరియా కోసం రైతులు, మహిళ రైతులు క్యూలైన్‌లలో ఉండి వారి వంతు కోసం ఎదురు చూశారు.

ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీవో రామ్మోహన్

జన్నారం, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచం వెదురు దినోత్సవాన్ని పురస్కరించు కొని మండల కేంద్రంలో మహేంద్రులు వెదురు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక రామాలయం నుంచి బస్టాండ్ వరకు వెదురుతో తయారు చేసిన వస్తువులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్, తెలంగాణ తల్లి, ఆచార్య జయశంకర్ విగ్రహా లకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బస్టాండ్ వద్ద జెండాను ఆవిష్కరించారు. మేదరి వాడలో గల మహేంద్రభ వనంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎఫ్‌డీవో రామ్మోహన్ హాజరై మాట్లాడుతూ వెదురు దినోత్సవాన్ని 2009లో థాయిలాండ్ దేశంలో ఘనంగా నిర్వహించా రని ప్రపంచ వ్యాప్తంగా వెదురుకు గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వోలు సుష్మ రావు, శ్రీధరాచారి, బీజేపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మధుసూదన్‌రావు, ముజాఫర్ అలీ, నాయకులు నర్సయ్య, రాజన్న, మల్లయ్య, రాములు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలి

తాండూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్య పనులను ప్రతి రోజు నిర్వహించాలని మండల పంచాయతీ అధికారి అనిల్‌కుమార్ సూచించారు. గురువారం రాజీవ్‌నగర్ గ్రామపంచాయతీలో పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోడ్లను, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. రోడ్డుకిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. గ్రామాల్లో సేకరించిన తడి, పొత్త చెత్తను కంపోస్టుషెడ్‌కు తరలించాలన్నారు. వాటార్ ట్యాంకులను శుభ్రం చేయాలని, క్లోరినేషన్ చేయాలన్నారు. అనంతరం పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు రికార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

లక్షెట్టిపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలో తైక్వాండోలో శిక్షణ పొందుతున్న పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యున్నతమైన ప్రతిభ కనబర్చి బంగారు, రజక పతకాలు సాధించారు. ఈనెల జోగులాంబ గద్వాలలో జరిగిన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులను లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి. ఎస్సై గోపతి సురేష్ అభినందించారు.

విద్యార్థులు ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకుడు సుధాకర్ తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

తాండూర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : పోషణ్ బీ పడాయి బి కార్యక్రమంపై తాండూర్‌లో బుధవారం మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో చేపట్టాల్సిన విధులను జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ, ఫైనాన్స్ లిటరసీ అధికారిణి లిప్సికలు బేటి బచావో బేటి పడావో పథకం, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఆన్‌లైన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, మహిళ హెల్ప్‌లైన్, సుకన్య సమృద్ధి యోజన వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. సీడీపీవో స్వరూపరాణి, సూపర్ వైజర్‌లు రమాదేవి, స్వరూప, పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న యోగాసనాలు

మందమర్రిరూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి పట్టణానికి చెందిన మద్ది శంకర్ గురువారం సింగరేణి పాఠశాల మైదానంలో అంతర్జాతీయ యోగా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు కోసం అద్భుతమైన యోగాసనాలు ప్రదర్శించారు. 60 నిమిషాల వ్యవధిలో 180 సార్లు సూర్య నమస్కారాలను చేశారు. అలాగే 2160 స్టెప్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ సతీష్‌కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణలు హాజరై మాట్లాడారు. మద్దిశంకర్ అద్భుతమైన యోగాసనాలు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోశాధికారి కనపర్తి రమేష్, హిందు ఉత్సవ కమిటీ నాయకులు అనంతాచారి, పోశం, సదానందం, రాజలింగు, డాక్టర్ అద్వైత పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక శాఖ నిర్వహించే పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దండేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ దుర్గం ధనరాజ్ అన్నారు. చింతపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి 257 పశువులకు వైద్య చికిత్సలు, టికాలను పంపిణీ చేశారు. అనంతరం రైతులకు పశువుల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది అంజూమ్, ప్రభుకుమార్, ఇందిరా, శిరీష, స్వప్న, శ్రీనివాస్, కుమార్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కుమరం భీం జిల్లా వార్తలు
8
శుక్రవారం 19 సెప్టెంబరు 2025

- తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో రైతుల పడిగాపులు
- అధికారుల తీరుపై మండలాల్లో అన్నదాతల నిరసనలు
- ప్రభుత్వం సరిపడా అందజేయాలని డిమాండ్



యూరియా అందక ఎదుగుదల లేని పత్తి

బాలాజీఅనుకోడ రైతు వేదిక వద్ద యూరియా కోసం వేచి ఉన్న రైతులు (ఫైల్)

అదను దాటుతున్నా.. అందని యూరియా

చింతలమానేపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతులు యూరియా సకాలంలో అందక అవస్థలు పడుతున్నారు. పత్తి, వరి పంటకు సరైన సమయంలో యూరియా వేయకపోవడంతో ఎదుగుదల లేకుండా పోతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. నెల రోజులు దాటుతున్నా..జిల్లాలోని రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. అదను దాటితే దిగుబడి వస్తుందో రాదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం రైతులు తెల్లవారే సరికి యూరియా పంపిణీ కేంద్రాల వద్ద క్యూ కడుతున్నారు. నెల రోజులుగా యూరియా దొరకకపో వడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. ప్రజా ప్రతినిధులు యూరియా కోసం పట్టించుకోవడం లేదని, అధికార యంత్రాంగం రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమ య్యారని రైతులు చెబుతున్నారు. ధర్నాలు, నిరసనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కొంత మంది రైతులు తమ చేన్లల్లో, పొలాల్లో యూరియాకు బదులు ప్రత్యామ్నాయంగా ఇతర ఎరువులను వినియోగిస్తున్నారు.

● 4.5 లక్షల ఎకరాల్లో పంటలు..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 1.23 లక్షల మంది రైతులు ఉండగా 4.5 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. అందులో 3,35,363 ఎకరాలు పత్తి పంట, 56,861 ఎకరాల్లో వరి పంట సాగవుతోంది. 30,430 ఎకరాల్లో కంది, 1000 ఎకరాల్లో మొక్కజొన్న, 1500 ఎకరాల్లో ఇతర పంటలు సాగవుతున్నాయి. ఫ్లైలో ఆగస్టు నెల వరకు 42,062 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 36 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది. పీఏసీఎస్, డీసీఎంఎస్, హాకా, ఎఫ్‌పీఓలు, ఏఆర్‌ఎస్‌కే సంఘాలు 71తో పాటు ప్రైవేటు ఎరువులు, ఫర్టిలైజర్ షాపులు 380 వరకు ఉన్నాయి. వీటి ద్వారా యూరియా విక్రయిస్తున్నారు. జిల్లాలో గత ఖరీఫ్ ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 42,062,289 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగింది. ప్రస్తుత సీజన్లో అదే సమయంలో 36వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది. ప్రస్తుతం 260 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండగా వాటిని సరఫరా చేస్తున్నారు.

అయితే సీజన్ మొ త్తంలో ఎకరాకు రెండు బస్తాల యూరియా నాలుగు దఫాల్లో వాడాల్సి ఉండగా రైతులు మాత్రం రెట్టింపు వాడుతుండడంతో కొరత ఏర్పడుతుందని అధికారులు చెబుతున్నారు. కాగా ప్రభుత్వ రంగ సంస్థల వద్ద ఎకరాకు ఒక బస్తా రూ. 266 చొప్పున విక్రయిస్తు న్నారు. చార్జీలు అదనంగా వసూలు చేస్తున్నారు. కానీ యూరియా కోసం పడిగాపులు కాస్తుండడంతో ఇదే అదునుగా కొందరు దళారులు బస్తాకు రూ. 600 - 800 వరకు విక్రయిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులను రైతులకు కట్టబెడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇక కౌలు రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ప్రభుత్వం సరిపడా యూరియా అందజేయాలని రైతులు కోరుతున్నారు.

రెండు బస్తాలు మాత్రమే..

\- రమేశ్ కుకడ్కర్, రైతు, బాలాజీఅనుకోడ



ఒక్కో రైతుకు రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల్లో రెండు బస్తాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. ఇది రైతులకు ఏ మాత్రం సరిపోదు. భూమి ఎక్కువగా ఉన్న రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందజేయాలి. రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని ఎకరాలు ఉన్నా కేవలం 2 బస్తాల యూరియా మా త్రమే పంపిణీ చేస్తే యూరియా కోసం ఎన్ని రోజులు తిరగాలి. పూర్తిగా ఒకే సారి పంపిణీ చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవు.

యూరియా పంపిణీలో విఫలం..

\- జూమిడి సాగర్, రైతు, డబ్బా



రైతాంగానికి సరిపడా యూరియా పంపిణీలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. ప్రజా ప్రతినిధులు పట్టించుకొని రైతాంగానికి పూర్తి స్థాయిలో యూరియా పంపిణీ చేసేలా కృషి చేయాలి. యూరియా ఆలస్యం కావడం వల్ల పంటల దిగుబ డిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో రైతులు నష్టపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా రైతులందరికీ పూర్తి స్థాయిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నేర రహిత సమాజం కోసం కృషి చేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ చిత్తరంజన్

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నేర రహిత సమాజం కోసం కృషి చేయాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీపీవో కార్యాలయంలో డివిజన్‌లోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్లకు వివిధ సమస్యలతో వచ్చే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. నేర రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. నేరాల నియంత్రణ కోసమే నిరంతరం పాటు పడాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు కేసు నమోదు చేయడంతో పాటు దర్యాప్తు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఐలు బాలాజీ వరప్రసాద్, రమేష్, సత్యనారాయణ, సంజయ్‌లతో పాటు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలి



టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గదిని ప్రారంభిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వన్యప్రాణుల సంరక్షణ కోసం టాస్క్‌ఫోర్స్ పాటుపడాలని జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ అన్నారు. డీపీవో కార్యాలయంలో గురువారం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గదిని ప్రారంభిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌తో కలిసి వన్యప్రాణులకు సంబంధించిన కేసులలో శిక్షలకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వన్యప్రాణులను వేటాడే కేసులో నిందితులకు త్వరగా శిక్షపడేలా చూడాలన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం టాస్క్‌ఫోర్స్ పని చేయాల్సి ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ వన్యప్రాణుల సంరక్షణ కోసం కృషి చేయాలన్నారు. టాస్క్‌ఫోర్స్ సమావేశాలు నిర్వహిస్తూ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్, ఎఫ్‌డీఓ సుశాంత్‌సుఖదేవ్, సిబ్బంది ముసవీర్, ఝాన్సీరాణి, సద్దాం పాల్గొన్నారు.

వన్యప్రాణులకు హాని తలపెడితే చర్యలు

పెంచికలపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎవరైన వన్యప్రాణులకు హాని తలపెడితే చర్యలు తప్పవని డాగ్‌స్క్వాడ్ ఇన్‌చార్జి అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని ఎల్లూరు, కోయచిచ్చాల, ఆగర్‌గూడ, కమ్మర్‌గాం, గుండెపల్లి గ్రామాల్లో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌తో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక జాగిలం బెల్జియం షెపర్డ్ అని చెప్పారు. దీన్ని ప్రత్యేకంగా ఆర్మీ ఆధ్వర్యంలో తొమ్మిది నెలలు శిక్షణ అనంతరం అటవీ శాఖలో నేరాలను ఖచ్చితంగా పకడ్బందీగా పపట్టుకోవడానికి అటవీ శాఖ ఉపయోగిస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం జాగిలం వయస్సు కేవలం పది నెలలు అని అన్నారు. దీని జీవిత కాలం 12 నుంచి 14 ఏళ్లు ఉంటుందని తెలిపారు. సంఘటన స్థలంలో నేరస్థుల వాసనని ఇది ఐదు రోజులు అయినా కూడా పసిగట్ట గలదని అన్నారు. డాగ్ స్క్వాడ్ కోసం ప్రత్యేకంగా ఇద్దరు బీట్ అధికారులను, కేర్ టేకర్, బొలేరో వాహనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ జగన్మోహన్‌గౌడ్, సల్మా, బీట్ అధికారులు లచ్చన్న, అరవింద్, సతీష్, అరవింద, దినేష్, మహేష్, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించాలి

సిర్పూర్(యు), సెప్టెంరు 18(ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఎంఈవో కుడ్మేత సుధాకర్ కోరారు. మండల కేంద్రంలో ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఆడ జంగు(నేట్నూర్ ఎంపీపీ పాఠశాల), ప్రవీణ్‌కుమార్‌ను(జడ్పీహెచ్ఎస్ పాఠశాల సిర్పూర్(యు)) ఆదివాసీ నాయకులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అనక దేవేందర్, రాష్ట్ర నాయకులు ఆత్రం ఆనంద్‌రావు, సర్పంచ్ ఆర్క నాగోరావు, మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, మాజీ ఎంపీటీసీ ఆత్రం గోవింద్‌రావు, తుడుం దెబ్బ నాయకుడు నాగోరావు, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దత్తు, ఉపాధ్యాయులు మోహన్, భూమన్న, శ్రీనివాస్, ఆదివాసీ మిత్ర వేల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఆడ వెంకటేష్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

బెజ్జూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు శ్రావణ్, మాన్విత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన డాక్టర్ అవినాష్ జిల్లా వైద్య శాలకు ప్రమోషన్‌పై వెళ్లారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ముగ్గురు వైద్యులు విధుల్లో చేరినట్లు డాక్టర్ జోగేందర్ తెలిపారు. విధుల్లో చేరిన వారిలో తిర్యాణికి చెందిన డాక్టర్ రోష, కాగజ్‌నగర్‌కు చెందిన కృప సందీప్, రుబీనా బేగంలు ఉన్నట్లు తెలిపారు.

గంజాయి సాగు చేస్తున్న ఒకరి రిమాండ్

కెరమెరి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కేస్లాగూడ శివారులో గంజాయి సాగు చేస్తున్న కినక గోపాల్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మదుకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్న సమయంలో కేస్లా గూడ గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించగా కినక గోపాల్ పొలంలో పది గంజాయి మొక్కలు లభించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని గురువారం ఆసిఫాబాద్ పీఆర్ఎల్, జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరిచామని అన్నారు. కోర్టు నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. గంజాయి సాగు, విక్రయం, వినియోగం చట్ట పరంగా నేరమని అన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నూతన భవనం మంజూరు చేయాలి

వాంకిడి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీబాలుర వసతి గృహానికి నూతన భనం మంజూరు చేయాలని గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి సజీవన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకులు మాట్లాడుతూ వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరిందన్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. గోడలు పెచ్చులూడి పోతుండడం, పై కప్పుడు నుంచి నీరు కారుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దినకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

కాగజ్‌నగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎంపీ గోడం నగేష్ అన్నారు. కాగజ్‌నగర్‌లో పాల్వాయి పురుషో త్తంరావు కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమలో గురువారం ఆయన మాట్లాడారు. క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. క్రీడాకారులు ప్రతిభ జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. అలాగే క్రీడా అభివృద్ధి కోసం భవిష్యత్తు కార్యచరణ చేపడుతున్నట్టు తెలిపారు. ఖేలో ఇండియా స్కీం ద్వారా క్రీడలను అభివృద్ధి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తంరావు స్మారక కబడ్డీ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ క్రీడల్లో ఓటమి చెందిన వారు నిరాశ పడకుండా గెలుపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు బహుమతిని అందజేస్తున్న ఎంపీ గోడం నగేష్

సంక్షిప్త సమాచారం

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నిజాం కళాశాల మైదానంలో ఈ నెల 26 నుంచి 29 వరకు నిర్వహించే హ్యాండ్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడా పాఠశాలలో చదువు తున్న సోయం గుంబాయి, సిడాం వైష్ణవి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జంగు, పీడీ మీనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కోచ్ అరవింద్, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, జిల్లా ఇన్‌చార్జి అరిగెల మల్లికార్జున్, క్రీడల అధికారి షేకు, ఏసీఎంఓ ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీఓలు చిరంజీవి, హెచ్‌డబ్ల్యూఓ సాయిబాబా, కోచ్‌లు విద్యాసాగర్, తిరుమల్, సాయి, రవి, యాదగిరి అభినందించారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జ్యోతిబాఫూలే బాలుర, జూనియర్ కళాశాలలో గురువారం షీ టీం సేవలపై షీ టీం ఇన్‌చార్జి ఎస్సై బిక్కాలాల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ ఎన్‌డీపీఎస్ యాక్ట్, సైబర్‌క్రైంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత, షీ టీం సభ్యులు స్వప్న, రజిని, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): పిల్లల్లో పోషకాహార లోపం ఉండకుండా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు కృషి చేయాలని అస్పరేషన్ బ్లాక్ అధికారి డాక్టర్ బాలరాజు రాజారామ్ సూచించారు. పోషణ మాసోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలోని వడ్డెపల్లి గార్డెన్‌లో గురువారం అంగన్‌వాడీలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో తిరుపతమ్మ, సిబ్బంది స్వప్న, విజయ, కళావతి, యశోద, పెంటుబాయి, లైలా పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్‌చార్జి కార్యదర్శి సత్యనారాయణగౌడ్‌ను సస్పెండ్ చేస్తూ డీసీవో బిక్కు రాథోడ్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కార్యదర్శి విధులపై నిర్లక్ష్యం వహించడంతో పాటు రుణాల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారని ఇటీవల ఫిర్యాదులు అందడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ అధికారులు పెట్టిన ఆన్‌లైన్ లిస్టులో తమ పేర్లు రాలేదని రైతులు గురువారం వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారం రోజుల క్రితమే తాము అన్ని వివరాలు, ఆధార్‌కార్డు, పట్టాపాసు పుస్తకం అందజేసినప్పటికీ తమ పేర్లు రాలేదని చెప్పారు. మళ్లీ యూరియా రాగానే రైతులందరికి పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారులు రైతులకు హామీ ఇచ్చారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాగజ్‌నగర్ గురుకులం కళాశాలలో విద్యార్థినులు, అధ్యాపకులు ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ భాగ్య మాట్లాడుతూ దసరా సెలవులకు ముందుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించామని తెలిపారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ వెళ్లే దారిలో కొండ చిలువ కనడడంతో కలకలం చోటు చేసుకుంది. గమనించిన యువకులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కాగా కొంత మంది యువకులు కొండ చిలువను ఫొటోలు సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో కాంట్రాక్టు కార్మి కులకు వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ చేస్తున్న సమ్మె గురువారం కొనసాగింది. అధికారులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కౌటాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ముత్తంపేట జిల్లా పరిషత్ సెకండరీపాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బయో స్టాండ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో కొండయ్య ట్రేడర్స్ నిర్వహకులు ప్రతి ఒక్కరికి రూ.2500 చొప్పున స్కాలర్ షిప్ రూపంలో వారి అకౌంట్లలో జమ చేసి పంపిణీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో హనుమంతు, ప్రతినిధులు, కొండయ్య ట్రేడర్స్ నిర్వహకులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

కెరమెరి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్, సీఐటీయూ నాయకుడు అనిల్‌లు కోరారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న పింఛన్‌దారులు

కౌటాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దివ్యాంగులకు ఆరు వేలు, చేయూత పెన్షన్‌దారులకు నాలుగు వేలు, కండరాలు క్షీణించిన వారికి రూ.15 వేలు చెల్లించాలని గురువారం లబ్ధిదారులు రాస్తారోకో నిర్వహించారు. దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితం తువులు, గీతకార్మికులు, బీడీ కార్మికులు, హెచ్ఐవీ బాధితలు, బోధకాలు, కిడ్నీ బాధి తులు వీహెచ్‌పీఎస్, సీపీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పెద్దశంకర్, విఠల్, గణపతి, పొల్కు, మొండి పాల్గొన్నారు.

పొర్లుదండాలతో నిరసన



నిరసన తెలుపుతున్న హాస్టల్ వర్కర్లు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గిరిజన హాస్టల్ వర్కర్లకు ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ ఎదుట గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డెయిలీవేజ్, ఔట్‌సోర్సింగ్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో పొర్లుదండాలు పెడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అలాగే సమ్మర్ క్యాంపు వేతనాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కృష్ణమాచారి, ప్రభాకర్, వసంత్‌రావు, రాంబాయి, కోటయ్య, సదాశివ్, లక్ష్మణ్, భారత్, రమేష్, సంతోష్, శశికళ, ప్రమీల, ఇందు, రాందాస్, గంగుబాయి, జంగుదేవి, సీతారాం, తిరుపతి, రుక్మాబాయి, దివ్య, లక్ష్మి, మాన్కు, రాధాబాయి పాల్గొన్నారు.

సరిపడా యూరియా అందజేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చింతలమానేపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందజేయాలని, కర్జెల్లి-గూడెం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు నాయకులు గురువారం తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు శివాజీ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలిపారు. కర్జెల్లి నుంచి గూడెం రోడ్డు మరమ్మతులు చేపట్టక పోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో పనులు పూర్తి చేయక పోతే అధికారంలో ఉన్న నాయకులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గానికి వందేభారత్ రైతులు వస్తుంది కానీ గూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు రాదా అంటూ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకయ్య, నాజీం హుస్సేన్, రాజన్న, రాఘవరెడ్డి, రాజన్న, నారాయణ, శ్రీను, నీలాగౌడ్, సోమయ్య, విఘ్నేష్, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.